Digital, tmedia.net.in
టీ-మీడియా
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
సామాజికం.. ప్రజల పక్షం...
TMEDIA 11వ వార్షికోత్సవం 2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!
సంపుటి : 200
సంచిక : 300
పేజీలు : 3
GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN
శుక్రవారం, జులై 10, 2026

## రాజ్యసభ ఫ్లోర్ లీడర్‌గా వద్దిరాజు కు నామ శుభాకాంక్షులు



**టీ మీడియా,జూలై9,ఖమ్మం :**రాజ్యసభలో బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా నియమితులైన ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, రాజ్యసభలో బీఆర్ఎస్ పార్టీ తరపున తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర గొంతుకను సమర్థవంతంగా వినిపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర హక్కులు, ప్రయోజనాల పరిరక్షణతో పాటు ప్రజా సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాలని

2లో

# తెలంగాణ చరిత్రలోనే
# అతిపెద్ద రైతు ఆశీర్వాద సభ

**-9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ**

**రైతు మేళాలో పాల్గొన్న**

### డిప్యూటీ సీఎం భట్టి , మంత్రి తుమ్మల





**టీ మీడియా, జులై 9, చింతకాని:**రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలో గురువారం నిర్వహించిన మెగా రైతు మేళాకు రైతులు విశేషంగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మంత్రివర్గం రైతుల అవసరాలు, వ్యవసాయ రంగ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందన్నారు. విత్తనం వేసినప్పటి నుంచి పంట కొనుగోలు వరకు ప్రతి దశలో రైతులకు ప్రభుత్వం అండగా ఉంటోందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమంపై ప్రతిపక్షాలు అనవసర విమర్శలు చేస్తున్నాయని, తమ ప్రభుత్వం మాటలకు పరిమితం కాకుండా చేతల్లో చూపించే ప్రభుత్వమని అన్నారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన నాగార్జున సాగర్, శ్రీరాం సాగర్, కడెం వంటి సాగునీటి ప్రాజెక్టులు నేటికీ రైతులకు నీరందిస్తున్నాయని, గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం కుంగిపోవడం ఆ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో ప్రతి కుటుంబానికి వ్యవసాయంతో అనుబంధం ఉందని, అందుకే ఇక్కడ రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనన్నారు.ప్రభుత్వానికి అనేక సమస్యలు ఉన్నప్పటికీ ధాన్యం, మొక్కజొన్న తదితర పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేశామని తెలిపారు. వ్యవసాయ ఆధునికీకరణ కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని, ఖమ్మం నుంచి ఆదిలాబాద్ వరకు ప్రతి జిల్లాలో ఆయిల్‌పామ్ సాగును విస్తరిస్తున్నామని తెలిపారు.రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రత్యామ్నాయ పంటలపై శాస్త్రవేత్తలతో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జూలై 10న జరిగే రైతు ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి సహా తెలంగాణ మంత్రివర్గం మొత్తం హాజరవుతుందని అన్నారు.ప్రస్తుతం రైతులకు అందుతున్న ప్రతి నీటి చుక్క కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన సాగునీటి ప్రాజెక్టుల ద్వారానే వస్తోందని తెలిపారు. రైతులను మాయమాటలతో మోసం చేసే పార్టీలకు ప్రజలు అవకాశం ఇవ్వబోరని అన్నారు.రైతు సంక్షేమానికి పునాదులు వేసిన ప్రభుత్వాలను రైతులే కాపాడుకుంటారని, ప్రతిపక్షాలు ప్రచారం చేస్తున్న అబద్ధాలను ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. చింతకాని మండలంలో మూడు లక్షల మంది రైతులతో భారీ రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు.వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులను రైతులకు అందించాలనే లక్ష్యంతో స్టాల్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. రైతుల అభివృద్ధికి అవసరమైన ప్రతి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని, శాస్త్రవేత్తలు చెప్పే అంశాలను రైతులు శ్రద్ధగా విని గ్రామాలకు తీసుకెళ్లాలని కోరారు. ఆధునిక సాగు పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయంతో పాటు ఫిషరీస్, హార్టికల్చర్ తదితర అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం తెలిపారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి ఖమ్మం జిల్లాలో జూన్ 30న నిర్వహించాల్సిన రైతు ఆశీర్వాద సభ వర్షాల కారణంగా జూలై 10వ తేదీకి వాయిదా పడిందన్నారు. తెలంగాణ చరిత్రలోనే అతిపెద్ద రైతు సభను చింతకాని మండలంలో నిర్వహిస్తున్నామని తెలిపారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సకాలంలో కురవడం లేదని, ఈ ఏడాది నీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు ఎలా వ్యవసాయం చేయాలనే అంశాలపై వ్యవసాయ శాఖ శాస్త్రీయ సూచనలు అందిస్తోందన్నారు.వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వైరా ప్రాజెక్టుకు గోదావరి జలాలు అందించాలని చేసిన విజ్ఞప్తికి డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకాన్ని వినియోగించుకుంటూ రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలను వైరా ప్రాజెక్టుకు తరలిస్తున్నామని, దీంతో వర్షాలతో సంబంధం లేకుండా దాదాపు లక్ష

3లో

# న్యాయవాదిపై కేసు

**రెండు రోజుల పాటు కోర్టు విధుల బహిష్కరణ**



**టీ మీడియా,జూలై9,దమ్మపేట, :** సివిల్ వివాదాల్లో పోలీసుల జోక్యం, ఏకపక్ష తీరుపై దమ్మపేట న్యాయవాదుల సంఘం (బార్ అసోసియేషన్) తీవ్ర స్థాయిలో భగ్గుమంది. దమ్మపేట రెవెన్యూ మౌజా పరిధిలోని 273/1 సర్వే నంబర్ సివిల్ పంచాయితీలో పోలీసులు అనవసరంగా తలదూర్చడమే కాకుండా.. వివాదంతో స్థానిక న్యాయవాది గోళ్ల భవాని కృష్ణ యాదవ్‌పై కేసు బనాయించడాన్ని బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. పోలీసుల తీరుకు నిరసనగా గురు, శుక్రవారాలు కోర్టు విధులను పూర్తిగా బహిష్కరిస్తున్నట్లు న్యాయవాదులు ప్రకటించి పోరుబాట పట్టారు. దమ్మపేటలోని జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు వద్ద న్యాయవాదులు మీడియాతో మాట్లాడారు. సాధారణంగా ఏదైనా సివిల్ వివాదం లేదా సివిల్ నేచర్ ఉన్న కేసు వచ్చినప్పుడు చట్ట ప్రకారం పోలీసులు ముందస్తు నోటీసులు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. కానీ దమ్మపేట పోలీసులు మాత్రం నిబంధనలను తుంగలో తొక్కి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఘటనా స్థలంలో ఏదైనా గొడవ జరిగితే, అక్కడ ఉన్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టడం పోలీసుల విధి. కానీ, అక్కడ ఎలాంటి గొడవలు జరగకుండానే కేవలం కొందరి ఫిర్యాదు ఆధారంగా, కనీస విచారణ కూడా చేయకుండా స్థానిక న్యాయవాది భవాని కృష్ణ యాదవ్‌పై ఉద్దేశ పూర్వకంగా అక్రమ కేసు పెట్టి వేధించడం అత్యంత శోచనీయమన్నారు. న్యాయవాదిపై పెట్టిన అక్రమ కేసును దమ్మపేట బార్ అసోసియేషన్ సభ్యులంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నారని తెలిపారు. పోలీసుల తీరుకు నిరసనగానే ఈ రెండు రోజుల పాటు కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు స్పష్టం చేశారు. పోలీసులు తక్షణమే స్పందించి, న్యాయవాది గోళ్ల భవాని కృష్ణ యాదవ్‌పై బనాయించిన కేసును ఛార్జ్ షీట్ వేయకముందే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కేసు విచారణను శాంతియుతంగా ముందుకు తీసుకెళ్లాలని పోలీసు శాఖను కోరుతున్నామన్నారు. లేనిపక్షంలో దమ్మపేట పోలీసుల తీరుపై హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేస్తామని, అలాగే మానవ హక్కుల కమిషన్ కి కూడా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళి మోహన్, జనరల్ సెక్రెటరీ లక్కినేని నరేంద్ర బాబు, వైస్ ప్రెసిడెంట్ ముప్పిడి, సీనియర్ న్యాయవాదులు శ్యామ్ సుధాకర్, ఉడతనేని శ్రీనివాసరావు, మారం సతీష్ కుమార్, కాలం సంధ్యారాణి, తాము బాలరాజు, నల్లపు ఉదయ్ కుమార్, పాల్గొన్నారు.

# గంజాయి మత్తులో కొత్తగూడెం యువత

**3 టౌన్ పోలీసుల అదుపులో ఇద్దరు యువకులు**

2లో





## గంజాయి మత్తులో కొత్తగూడెం యువత

### 3 టౌన్ పోలీసుల అదుపులో ఇద్దరు యువకులు

**టీ మీడియా,జూలై9, కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజుఆదేశాల మేరకు జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యల లో భాగంగా,ప్రజల్లో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం, ముఖ్యంగా యువత గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా రక్షించడం లక్ష్యంగా, విశ్వసనీయ సమాచారం మేరకు కొత్తగూడెం పట్టణంలోని మెదరబస్తీ ప్రాంతంలో కొత్తగూడెం 3 టౌన్ పోలీసులు బుధవారం సాయంత్రం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గంజాయి సేవిస్తున్న ఇద్దరు యువకులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.అనంతరం వారిని వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, చట్టపరమైన ప్రక్రియలు చేపట్టారు. ఈ ఘటనపై క్రైమ్ నెం.ఇఇఇ/2026 కేసు నమోదు చేసినట్లు కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ వెలువరించరు. భవిష్యత్తులో ఇటువంటి చర్యలకు పాల్పడవద్దని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం, న్యాయస్థానంలో హాజరుపరిచి డీ-అడిక్షన్ సెంటర్‌కు పంపించనున్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డిఎస్పి మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసు శాఖ పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని, గంజాయి కొనుగోలు, విక్రయం, రవాణా, నిల్వ, వినియోగం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యాసంస్థల యాజమాన్యాలు, ప్రజలు మాదకద్రవ్యాలకు సంబంధించిన అనుమానాస్పద సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-112 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని తెలిచేసారు.



## పాలేరు దివ్య క్షేత్రాలలో వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనలు

### మంత్రి పొంగులేటి సతీమణి మాధురిపూజలు



**టీ మీడియా,జూలై9,పాలేరు** :పాలేరు నియోజకవర్గ పరిధిలో గురువారం ఆధ్యాత్మిక సౌరభం వెల్లివిరిసింది. కూసుమంచి, తిరుమలాయపాలెం మండలాల్లో అత్యంత వైభవంగా నిర్వహించిన నూతన ఆలయాల విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాలలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సతీమణి శ్రీమతి పొంగులేటి మాధురి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**శాస్త్రోక్తంగా మాధారేశ్వరుని ప్రతిష్ఠ.**

కూసుమంచి మండలం ఈశ్వరమాధారంలో శ్రీ పార్వతీ సమేత ఈశ్వర మాధారేశ్వర స్వామి వారి శివలింగ, ధ్వజస్తంభ, చండీశ్వర ప్రతిష్ఠాపనలు శాస్త్రోక్తంగా సంపన్నమయ్యాయి. వీటితో పాటు నవగ్రహ, నాగేంద్రస్వామి, గ్రామ దేవతల విగ్రహాలను ప్రతిష్ఠించారు. మూడవ రోజు వేడుకల్లో భాగంగా జరిగిన వేదమంత్ర హోమాలు, స్థిర యంత్ర స్థాపన, మహా పూర్ణాహుతి క్రతువుల్లో పాల్గొన్న పొంగులేటి మాధురికి అర్చకులు స్వాగతం పలికి వేదాశీర్వచనం అందించారు.

**- సీతారాముల కలశ ప్రతిష్ఠ..**

తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ సీతా సమేత శ్రీ రామాంజనేయ స్వామి వారి ఆలయ ధ్వజస్తంభ, శిఖర కలశ ప్రతిష్ఠాపన ముగింపు వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. మంగళవాయిద్యాలు, భక్తుల జయజయధ్వానాల నడుమ స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ పర్యటనలో భాగంగానే బచ్చోడు గ్రామంలోని మహిమాన్విత శ్రీ రామాలయాన్ని కూడా ఆమె సందర్శించి తారకరాముని దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకున్నారు.

**నూతన వధూవరులకు ఆశీస్సులు**

అదేవిధంగా పాలేరు గ్రామంలో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని పొంగులేటి మాధురి నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా బహూకరించారు.

# ఐఐఐటి సీట్లు సాధించిన విద్యార్థులు

### స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ



**టీ మీడియా,జూలై 9,కల్లూరు:** కల్లూరు స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బాసర ఐఐఐటి లో సీట్లు సాధించిన నలుగురు విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ ధాతల సహకారంతో ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో రమణ శివనందిని,షేక్ ఫరీదా, కోరుట్ల జోసాత్విక,మోదుగు రాంచరణ్ లకు ఆర్థిక సహాయం అందించారు.ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ దారవత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ పేద కుటుంబాలలో జన్మించిన విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకుని ప్రభుత్వ పాఠశాలలో కష్టపడి చదివిసీట్లు సాధించడం గర్వకారణమని అన్నారు.అదేవిధంగా ఏఎంసి చైర్మన్ భాగం నీరజ మాట్లాడుతూ మహిళలు ఏ విషయంలోనూ తక్కువ కాదని,ప్రతి రంగంలో ముందుండాలని సూచించారు.సమాజంలో బాలికలపై జరుగుతున్న దుర్ఘటనలను దృష్టిలో ఉంచుకుని ప్రతి విద్యార్థిని తనను తాను రక్షించుకునే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి ఉబ్బన బాబురావు మాట్లాడుతూ పేదరికం కారణంగా ఉన్నత విద్యకు దూరమవుతున్న విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ వేదికగా నిలిచి ఆర్థిక సహాయం అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే విద్యా సంవత్సరంలో కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఐఐఐటి సీట్లు సాధించిన ప్రతి విద్యార్థికి ఇదే విధంగా సహాయం అందించేందుకు ఫౌండేషన్ కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యా అధికారి,పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి,కౌన్సిలర్ యాస నాగమణి శ్రీకాంత్,ఫౌండేషన్ కమిటీ సభ్యులు ఉబ్బన బాబురావు, జో. రామకృష్ణ, కె. వెంకటేశ్వర్లు,యు.వేణుబాబు,కృష్ణ,ఎం.వెంకటేశ్వరావు,ఎస్కే ముజీమ్,ఉపాధ్యాయులు, మీడియా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# కస్తూర్బా విద్యార్థులకు ఎస్పీడీ ప్రశంస పత్రాలు

### 90 శాతం పైగా హాజరుతో కారేపల్లి కేజీబీవీకి ప్రత్యేక గుర్తింపు

**టీ మీడియా,జూలై09,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం కారేపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)విద్యార్థినులు అత్యధిక హాజరు శాతం నమోదు చేయడంతో రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్(ఎస్పీడీ) నుంచి ప్రశంస పత్రాలు అందినట్లు విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ జి.ఝాన్సీ సౌజన్య తెలిపారు.విద్యార్థుల హాజరును పటిష్టంగా అమలు చేసేందుకు కస్తూర్బా విద్యాలయాల్లో ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు నమోదు విధానాన్ని అమలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.ఈ విధానంలో కారేపల్లి కేజీబీవీ విద్యార్థినులు 90 శాతం కంటే ఎక్కువ హాజరు నమోదు చేయడంతో ఎస్పీడీ కార్యాలయం నుంచి ప్రశంస పత్రాలు అందాయని పేర్కొన్నారు.ఖమ్మం జిల్లాలో మొత్తం 14 కస్తూర్బా విద్యాలయాలు ఉండగా,కారేపల్లి కస్తూర్బా విద్యాలయానికే అత్యధిక సంఖ్యలో ప్రశంస పత్రాలు రావడం విద్యాలయానికి గర్వకారణమని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థినులు,ఉపాధ్యాయులను అభినందించిన స్పెషల్ ఆఫీసర్,ఇదే స్ఫూర్తితో క్రమశిక్షణ,హాజరు శాతాన్ని కొనసాగించి విద్యా రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

### రాజ్యసభ ఫ్లోర్ లీడర్‌గా వద్దిరాజు కు నామ శుభాకాంక్షులు

ఆకాంక్షించారు. వద్దిరాజు రవిచంద్ర నాయకత్వంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ మరింత సమర్థవంతంగా పనిచేస్తూ తెలంగాణ ప్రయోజనాల సాధనలో ముందుండాలని ఆశీస్తూ మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన బానోత్ మనీషా లక్ష్మి

### బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా

**టీ మీడియా,జూలై09,సింగరేణి(కారేపల్లి):**బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోత్ మనీషా లక్ష్మి గురువారం సింగరేణి మండలంలో విస్తృతంగా పర్యటించి పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు.ఈ సందర్భంగా ఇటీవల మృతి చెందిన మాదారం గ్రామ ఉపసర్పంచ్ బానోత్ లాలు,పేరుపల్లి గ్రామానికి చెందిన బుడిగ శ్రీను,పాత కమలాపురం గ్రామ మాజీ సర్పంచ్ దివంగత తేజవత్ బాబురావు కుటుంబ సభ్యులను కలిసి వారి చిత్రపటాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా మనీషా లక్ష్మి మాట్లాడుతూ,కష్టసమయంలో బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని,వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని భరోసా ఇచ్చారు.కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, పార్టీ తరఫున అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వాంకుడోత్ జగన్, మాజీ దిశ కమిటీ సభ్యులు లకావత్ లక్ష్మణ్, జిల్లా మైనార్టీ నాయకులు ఎస్కే గౌసుద్దీన్, జిల్లా నాయకులు డొంకెన రవీందర్,పేర్ని వెంకటేశ్వర్లు,యువజన నాయకులు జడల కళ్యాణ్,రామారావు,హరీష్,గంగరబోయిన మురళి,పిల్లలమర్రి వెంకటేష్,మధు,పెద్దబోయిన సురేష్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కిందపడ్డ బైక్.. యువకుడు మృతి

**టీ మీడియా,జూలై9,ఖమ్మం రూరల్ :** రోడ్డు ప్రమాదంలో ఓ ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన ఘటన గురువారం ఖమ్మం రూరల్ మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తల్లంపాడు నుండి ఖమ్మం వైపు ఓ ద్విచక్ర వాహనంపై ఇద్దరు యువకులు వస్తున్నారు. పొన్నెకల్లు గ్రామ పరిసర ప్రాంతాల్లోకి వచ్చే సమయంలో బైకు ఒక్కసారిగా అదుపుతప్పి పడిపోవడంతో అక్కడికక్కడే ఓ యువకుడు మృతి చెందగా, మరో యువకుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రుడిని మెరుగైన వైద్య కోసం ఖమ్మం వైద్యశాలకు తరలించారు. మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురికి తరలించారు.



# సీతారాముల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం .

**టీ.మీడియా,జూలై9,చింతూరు:** మండలం లోని ఏడుగురాళ్లపల్లి గ్రామంలో సీత రాముల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. గత మూడు రోజులుగా జరుగుతున్న ఈ ఆధ్యాత్మిక వేడుకలు, నేడు మూలవిరాట్ల ప్రాణ ప్రతిష్ఠతో భక్తి శ్రద్ధల నడుమ ముగిశాయి. విగ్రహ దాతలు హైదరాబాద్ వారు కాగా, ముఖ్యఅతిథిగా ఆర్ ఎస్ ఎస్ నాలుగు జిల్లా ప్రచారక్ విభద్రరాజు, హిందూ ధర్మజాగరణ సమితి పద్మావతి పాల్గొన్నారు., ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముని జీవితం మానవాళికి ఆదర్శమని, ఆయన చూపిన ధర్మ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు.నేటి యువత సనాతన ధర్మాన్ని, సంస్కృతిని కాపాడుకోవాలని, తల్లిదండ్రులను గౌరవించడంలో రాముడిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు..గ్రామ ఐక్యత ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో శాంతిని, ప్రజల మధ్య ఐక్యతను పెంచుతాయన్నారు . ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలను అభినందించారు.విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణమంతా "జై శ్రీరామ్" నామస్మరణతో మారుమోగింది. ఈ విగ్రహ ప్రతిష్ఠ అనంతరం విచ్చేసిన భక్తులందరికీ ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలతో పాటు భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రామకోటేశ్వరావు, చింతూరు మండలం, కూనవరం, వి. ఆర్ పురం



మండలాల ప్రచారకర్తలు కర్రి శ్రీనివాస్ రావు, సవలం పద్మ, గ్రామ పూజారి సవలం గంగా రాజు, మాజీ ఉప సర్పంచ్ బాబురావు, కళ్యాణ్,భాస్కర రావు, కృష్ణ, కుర్సం శ్రీను, సరియం గోపాల్ రావు,లలిత, స్వప్న, చిట్టెమ్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## పూజారి మద్దిరాల ముక్తేశ్వరరావుకు గౌరవ డాక్టరేట్

**టీ మీడియా,జూలై9,భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రగతి నగర్ శివాలయం ప్రధాన అర్చకుడు ప్రముఖ శాస్త్రీయ సంగీత విద్వాంసులు మద్దిరాల ముక్తేశ్వర రావుకు అమెరికన్ యునైటెడ్ యూనివర్సిటీ పూదుచ్చేరిలోని కంభన్, కలైరంగం ఆడిటోరియంలో ఫౌండర్ అండ్ డైరెక్టర్ కె.వెంకటేశం చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. 40 సంవత్సరాల అనుభవం కలిగి ఉండి భజన బృందాలను రెండు తెలుగు రాష్ట్రాలలో తయారుచేసి ఆధ్యాత్మికత వైపు నడిపిస్తున్నారని ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈయనకు సంగీతంలో 48 గంటలు హార్మోనియం ప్రదర్శన ఇచ్చినందుకు "హార్మోనియం విధ్వన్మని" బిరుదుతో సత్కరించారు. కాకినాడలో భజన పోటీలలో అద్భుతమైన న్యాయ నిర్ణేతగా వ్యవహరించినందుకు కాకినాడ కమిటీ " స్వర్ణ సింహా కంకణం" బహుకరించి సత్కరించింది. "సువర్ణ సింహ తలాట సన్మాన" గ్రహీతగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమెరికన్ యునైటెడ్ యూనివర్సిటీ బాధ్యులకు ముక్తేశ్వర రావు ధన్యవాదములు తెలిపారు.



# అరుణోదయ నాగన్న ఆశయాలను కొనసాగిద్దాం

**కారేపల్లిలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సంతాప సభ**

**టీ మీడియా,జూలై09,సింగరేణి(కారేపల్లి):**సింగరేణి మండలం పేరుపల్లిలో గురువారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు,అరుణోదయ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అరుణోదయ నాగన్న సంతాప సభ నిర్వహించారు.ఈ సందర్భంగా నాగన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ కారేపల్లి మండల కార్యదర్శి వై. ప్రకాష్ మాట్లాడుతూ,కవి, గాయకుడు,రచయిత,కళాకారుడైన నాగన్న అరుణోదయ సాంస్కృతిక ఉద్యమ వ్యవస్థాపకుల్లో ఒకరిగా నిలిచారని అన్నారు.తన ఇంటి పేరునే "అరుణోదయ"గా మార్చుకుని గత ఐదు దశాబ్దాలుగా రైతులు,కూలీలు,కార్మికులు,పీడిత ప్రజల సమస్యలను పాటలు,కళారూపాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించారని కొనియాడారు.సమసమాజ స్థాపనే లక్ష్యంగా అనేక నిర్బంధాలను ఎదుర్కొంటూ పేద ప్రజల హక్కుల కోసం,తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి శ్వాస వరకు పోరాటాలకు ఊపిరి పోశారని పేర్కొన్నారు.నాగన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఉద్యమకారుడి బాధ్యత అని అన్నారు.నాగన్న స్వగ్రామమైన రాజారాంలో ఈ నెల 13వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహించే సంతాప బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ మండల నాయకులు అలెం గురవయ్య,చంద్రయ్య,పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి వై. జానకి,సుగుణ,కోటక్క,నాగేశ్వరరావు,నరేష్,సమ్మయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజు రవిచంద్రను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

**అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి**

**టీ మీడియా,జూలై09,సింగరేణి(కారేపల్లి):**రాజ్యసభ సభ్యులు,బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత వద్దిరాజు రవిచంద్ర,ఎమ్మెల్సీ తాతా మధులను సింగరేణి మండల బీఆర్ఎస్ నాయకులు గురువారం ఖమ్మంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్రను శాలువాతో ఘనంగా సన్మానించిన నాయకులు, సింగరేణి మండలంలోని పార్టీ పరిస్థితులు,స్థానిక సమస్యలు,ప్రజల అవసరాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.అలాగే ఎంపీ,ఎమ్మెల్సీ నిధుల ద్వారా మండలంలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, కొత్తతండా సర్పంచ్ దారావత్ మంగీలాల్,బీఆర్ఎస్ నాయకులు ముత్యాల వెంకటప్పారావు,బానోత్ రాందాస్,మాలోత్ పడిత్యా తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద సభ'కుతరలిరావాలి

**-తుంబూరు దయాకర్ రెడ్డి**



**టీ మీడియా, జులై 9ఖమ్మం :** చింతకాని మండలం జగన్నాథపురం వద్ద 10న శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్న 'రైతు ఆశీర్వాద సభ'ను విజయవంతం చేయాలని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.రాష్ట్ర రైతాంగానికి రూ. 9 వేల కోట్ల 'రైతు భరోసా' నిధులను జమ చేసిన సందర్భంగా నిర్వహిస్తున్న ఈ చారిత్రాత్మక సభకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వాకిటి శ్రీహరితో పాటు మన పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పాలేరు పరిధిలోని ఖమ్మం రూరల్, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాలు, ఏదులాపురం మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రామస్థాయిలో సమన్వయం చేసుకొని ప్రజలను, రైతులను భారీ సంఖ్యలో సభా వేదికకు తరలించి సభను జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ చరిత్రలోనే

ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు.తక్కువ కాలంలో, తక్కువ నీటితో పండే పంటలను రైతులు సాగు చేయాలని సూచించారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్నను కొనుగోలు చేయలేదని, రైతులు నష్టపోకుండా ఉండేందుకు డిప్యూటీ సీఎం రూ.5 వేల కోట్లు కేటాయించి మద్దతు ధరకు మొక్కజొన్న కొనుగోలు చేశారని తెలిపారు. మొక్కజొన్నతో పాటు జొన్న, సోయా తదితర పంటలను కూడా మద్దతు ధరకు కొనుగోలు చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనన్నారు. మొక్కజొన్న విక్రయించిన రైతుల ఖాతాల్లో మద్దతు ధర చెల్లింపులు రేపటిలోగా జమ చేస్తామని స్పష్టం చేశారు. జూలై 10న జరిగే రైతు ఆశీర్వాద సభ చారిత్రక ఘట్టమని, రైతులకు అవసరమైన ప్రతి సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు ఆశీర్వాద సభకు లక్షలాది మంది రైతులు హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఉద్యమాలు, పోరాటాలు, వ్యవసాయ రంగంలో ఖమ్మం జిల్లాకు ఘన చరిత్ర ఉందని, జిల్లాలో అత్యధికంగా ఆయిల్‌పామ్ సాగు జరుగుతోందన్నారు. సంప్రదాయ పంటలతోపాటు ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని, అధిక ఆదాయం వచ్చే పంటలను సాగు చేయాలని సూచించారు.సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల ద్వారా వచ్చే వేతనం కంటే ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం, ప్రకృతి సహకరించక పోయినా రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. రైతులకు అవసరమైన యూరియాను కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సమకూరుస్తున్నామని, యూరియా యాప్ ద్వారా అవసరమైన మేరకే కొనుగోలు చేయాలని సూచించారు. యూరియా యాప్ వల్ల దుర్వినియోగానికి అవకాశం లేకుండా పోయిందన్నారు.రైతులకు వాతావరణ పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నామని, మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి విత్తనాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. ప్రపంచంలో ఉన్న అత్యాధునిక వ్యవసాయ సాంకేతికతను రైతులకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మెగా రైతు మేళా, రైతు ఆశీర్వాద సభ నిర్వహణకు అద్భుతమైన ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం, అధికారులు, సిబ్బందిని మంత్రి అభినందించారు.వ్యవసాయ శాఖ సంచాలకులు గోపి మాట్లాడుతూలి వ్యవసాయం, అనుబంధ రంగాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను రైతులకు వివరించేందుకు ఈ మెగా రైతు మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆదర్శ రైతులు అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలను ఇతర రైతులకు పరిచయం చేయడం కూడా ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు.పంట మార్పిడి విధానం అమలు చేయడం, ఎరువుల వినియోగాన్ని తగ్గించడం, మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటల సాగు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి మెగా రైతు మేళా కోసం మొత్తం 150 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖతో పాటు హార్టికల్చర్, ఫిషరీస్, పశుసంవర్ధక శాఖలు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.మెగా రైతు మేళాకు 5 వేల మంది రైతులు వస్తారని అంచనా వేయగా దాదాపు 11 వేల మంది రైతులు హాజరయ్యారని తెలిపారు. రైతుల కోసం ఆధునిక వ్యవసాయ యంత్రాలు, సాంకేతిక పరికరాలను ప్రదర్శనకు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.తక్కువ వ్యయంతో అధిక దిగుబడులు ఎలా సాధించాలి, ఆధునిక సాంకేతికతను వ్యవసాయ రంగంలో ఎలా వినియోగించు కోవాలి అనే అంశాలపై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పిస్తారని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూలి ఈ నెల 10వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాకు విచ్చేయనున్నారని, 'రైతు ఆశీర్వాదం' పేరుతో మూడు లక్షల మంది రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొంటూ, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.